


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 24 జూన్ 2025

పేజీలు - 09


## మా కడుపులు కొడుతున్నారంటూ

# ఉపాధి కూలీలు ఆందోళన



8లో

## వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' స్టిక్కర్ లపై

# స్పెషల్ డ్రైవ్



సంబంధంలేని వారు స్టిక్కర్లు వినియోగిస్తే చర్యలు

జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరిక

వార్త 2వ పేజీలో

# బ్రాండెడ్ పేరుతో.. బురిడీ



- ధర ప్రియం.. నాణ్యత డొల్ల
- బ్రాండెడ్ పేరుతో నాసిరకం విక్రయం
- బియ్యం వ్యాపారుల ఇష్టారాజ్యం..
- జిల్లాలోనే ప్రముఖ బ్రాండెడ్ ప్యాకింగ్
- భారీ డిస్కౌంట్ పేరుతో బురిడీ
- తూకంలోనూ చేతివాటం చూపుతున్న హెూల్‌సేల్ వ్యాపారులు..
- 25 కిలోల ప్యాకెట్‌లో 3 కిలోలు తక్కువ..
- పర్యవేక్షణా లేదు.. తనిఖీలు లేవు..
- పట్టించుకోని విజిలెన్స్.. తూనికలు కొలతల అధికారులు.., మామూళ్ళతో సరి..

జిల్లాలో బియ్యం విక్రయాల్లో గోల్‌మాల్ జరుగుతోంది. బ్రాండెడ్ పేరుతో రంగురంగుల బస్తాల్లో నాణ్యతలేని బియ్యం నింపి అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రముఖ కంపెనీలు, స్థానికంగా గుర్తింపు పొందిన బ్యాగుల్లో వీటి విక్రయం జోరుగా సాగుతోంది. రూ.100,200 తక్కవ ధరకే అమ్మకం అంటూ వినియోగదారులను బురిడీకొట్టిస్తున్నారు. అందినకాడికి బహిరంగంగా దోచుకుంటున్నారు. బియ్యం విక్రయాలపై జిల్లాలో నియంత్రణ లేకపోవడంతో వ్యాపారుల దోపిడీకి అడ్డేలేకుండా పోయింది. అధికారుల పర్యవేక్షణ లేదు.. తనిఖీలు అసలే లేవు.

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్**

జిల్లాలో బియ్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బ్రాండెడ్ పేరుతో రంగురంగుల బస్తాల్లో బియ్యాన్ని నింపి వినియోగదారులను బురిడి కొట్టిస్తున్నారు. మిగతా 2పేజీలో



## ఫిర్యాదుదారులకు నాణ్యమైన

# పరిష్కారం

డీఆర్వో విశ్వేశ్వర నాయుడు



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడుతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ..మిగతా 2వపేజీలో

## కూటమి ప్రభుత్వం యువతను

# మోసం చేసింది

వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి



**కడప ప్రతినిధి– మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని యువతను అన్ని విధాలుగా మోసం చేసిందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం వైయస్ఆర్‌సీపీ పిలుపు మేరకు కడపలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ర్యాలీ...మిగతా 2వపేజీలో

## వీరబ్రహ్మేంద్ర స్వామికి

# 0.42 సెంట్లు భూమి వితరణ

వార్త 4వ పేజీలో

## నేడు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాల

# జాబితా విడుదల

50,541 దరఖాస్తుదారుల్లో సీట్లు దక్కే 4,400 మంది ఎవరో?

వార్త 2వ పేజీలో

# ఫిర్యాదు దారులకు నాణ్యమైన పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)



ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఆర్వో విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు వేంపల్లి మండలానికి చెందిన గంగాదేవి మాకు 0.44 సెంట్లు భూమి ఉండగా ఆన్ లైన్‌లో నాలుగు ఎకరాల భూమిగా చూపించడంతో తన కూతురుకి తల్లికి వందనం పథకం రాలేదని ఆన్లైన్లో భూమి వివరాలు సరిగ్గా నమోదు చేసి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామానికి చెందిన పావని అనే మహిళ నాకు రెండు కళ్ళు కనపడవని ఆధార్ లింక్ లో సదరం సర్టిఫికెట్ ఉన్నట్లు చూపిస్తోందని తప్పుగా నమోదైన ఆధార్ లింకు వివరాలను తొలగించి సదరం సర్టిఫికెట్ జారీ చేయగలరని అర్జీ సమర్పించారు. మైదుకూరు మండలానికి చెందిన సిద్ధారెడ్డి తన భూమి చుక్కల భూమిగా నమోదు చేశారని, ఆన్లైన్లో ఆ భూమిని తన పేరు పైకి ఎక్కించి భూ సమస్యను పరిష్కరించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసీ వెంకటపతి, జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండెడ్ పేరుతో బురిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షించే పేర్లతో ప్రజలను మోసం చేస్తున్నారు. రేటులో స్వల్ప వ్యత్యాసాన్ని చూపిస్తూ... నాణ్యత పేరుతో ప్రజలను మభ్యపెడుతూ అందినకాడికి దోపిడీ చేస్తున్నారు. నాణ్యతలేని బియ్యాన్ని అంటగడుతున్నారు. తూకంలో సైతం చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇన్ని రకాలుగా వినియోగదారులను మాయ చేస్తున్న వ్యాపారులపై పౌరసరఫరాలశాఖ, తూనికలు కొలతల శాఖ, రెవెన్యూశాఖ దృష్టిసారించకపోవడం గమనార్హం. కొందరు బియ్యం వ్యాపారుల మాయాజాలంతో ప్రజలు భారీగా మోసపోతున్నారు. నాణ్యత తక్కువ ఉన్న బియ్యానికి వివిధ బ్రాండ్ పేర్లతో ఎక్కువ ధరకు విక్రయించడం, తూకంలో ప్రమాణాలు పాటించకపోవడంతో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. సూపర్ క్వాలిటీ.. ఎ1 క్వాలిటీ బియ్యం పేరిట సాధారణ బియ్యాన్ని మార్కెట్లోకి తీసుకొస్తున్నారు.. మార్కెట్లో మంచి పేరున్న బ్రాండెడ్ కవర్లలో ఈ బియ్యాన్ని నింపి విక్రయాలు జరుపుతున్నారు. సాధారణంగా 25 కిలోల చొప్పన బస్తాలో నింపి విక్రయాలు జరుపుతుంటారు. ఇందులో సుమారు కిలో నుంచి రెండు కిలోల తూకం తక్కువగా వస్తోందని వినయోగదారులు ఆరోపిస్తున్నారు. సన్నరకాల బియ్యం సుమారుగా క్వింటాలుకు రూ.5,000 నుంచి రూ.6,000 వరకు ధర పలుకుతోంది. 25 కిలోల ఇస్తాకు రూ.1200 నుంచి రూ.1500 వరకు విక్రయిస్తున్నారు. పలు రకాల బ్రాండ్ల పేర్లు చేపి రూ.100, 200 వ్యత్యాసంతో జోరుగా విక్రయాలు సాగిస్తున్నారు. ఇందులో కిలో నుంచి రెండు కిలోలు తక్కువ వస్తుండడంతో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. తూకంలో మోసాన్ని గుర్తించాలనుకున్నా బియ్యం బస్తాలపై బ్యాచ్ నంబరు, ధర, ప్యాకేజీ డేట్, రైస్ మిల్లు పేరు, ఇతర వివరాలు ముంద్రించి ఉండటం లేదు. తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నప్పటికీ తూనికలు, కొలతల శాఖాధికారులు గానీ, ఇతర అధికారులు గానీ చర్యలు తీసుకుంటున్న సందర్భాలు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి.

జిల్లాలోని కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, బద్వేల్ వంటి ప్రాంతాల్లోని బియ్యం మిల్లుల్లో మర పట్టించిన ధాన్యాన్ని వివిధ బ్రాండ్ల పేరుతో ముంద్రించిన సంచుల్లో నింపి ప్యాక్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ బ్రాండ్లతో పాటు ఎప్పుడు వినని పేర్లతో సన్నబియ్యం... నాణ్యమైన బియ్యం అంటూ వినియోగదారుల నెత్తిన టోపీ పెడుతున్నారు. సన్నబియ్యానికి పేరున్న కోస్తా జిల్లాల నుంచి దిగుమతి చేసుకున్నామని నమ్మబలుకుతున్నారు. కానీ ఎక్కువ భాగం జిల్లాలో సేకరించిన ధాన్యం నుంచి మర పట్టినవే. వాటికి తోడు జిల్లాలో పంపిణీ జరుగుతున్న రేషన్ బియ్యాన్ని సైతం కొనుగోలు చేసి పాలీష్‌పట్టి బ్రాండ్లపేర్లు ముద్రించిన బ్యాంగుల్లో నింపి అమ్ముతున్నారు. ఇదంతా బహిరంగంగా సాగుతున్న అంశమే. బియ్యం డిమాండ్, స్థానిక గుర్తింపు పొందిన రకరకాల బ్రాండ్ల పేరుతో వీటి విక్రయాలు సాగుతున్నాయి. అదే బ్రాండ్ల పేరుతో స్థానిక మిల్లర్లు ప్యాకింగ్ చేసి విక్రయాలు చేస్తున్నారు. వాస్తవానికి జిల్లాలోని రైసు మిల్లులపై నిఘా కొరవడింది. గతంలో పౌరసరఫరాలు, విజిలెన్స్, తూనికలు, కొలతలశాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహించేవారు. చాలా కాలంగా జిల్లాలో ఆ తరహా దాడులు జరిగిన దాఖలాలు లేవు. దీంతో బియ్యం వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యాపారం చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ముఖ్యంగా హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్న కొందరు వ్యక్తులు ఇటువంటి మాయాజాలానికి పాల్పడుతున్నారు. జిల్లాలో విక్రయించడమే కాకుండా తిరుపతి, చెన్నై, బెంగుళూరు వంటి ప్రాంతాలకు అధికంగా ఈ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు.

**తక్కువ రకం బియ్యం.. ఎక్కువ ధరకు విక్రయాలు..**

భారీ డిస్కౌంట్ పేరుతో తక్కువ రకం బియ్యాన్ని సైతం ఎక్కువ ధరకు విక్రయాలు చేస్తున్నారు. కొందరు వ్యాపారులు దొడ్డు రకం బియ్యాన్ని సన్నరకాలుగా అమ్మి వినియోగదారుల నెత్తిన కుచ్చుటోపి పెడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు వ్యాపారులు తక్కువ ధర ఉన్న బియ్యంను ఎక్కువ ధర ఉన్న వాటితో కలిపి విక్రయిస్తున్నారు. మరో వైపు కొందరు హైబ్రిడ్ ధాన్యం బీపీటీ బియ్యంలాగా చెలామణి చేస్తున్నారు. హైబ్రిడ్ బియ్యాన్ని మరపట్టించిన తరువాత చూడటానికి బీపీటీ బియ్యంలా కనిపించినా వాస్తవానికి వీటి ధర బీపీటీ బియ్యంతో పోల్చితే క్వింటాలుకు రూ.400 నుంచి రూ.500 వరకు తక్కువగా ఉంటుంది. జిల్లాలో బియ్యం వ్యాపారుల చేస్తున్న మాయాజాలంపై సంబంధిత అధికారులు దృష్టిసారించాల్సి ఉంది. సన్నబియ్యం పేరుతో అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు ట్రిపుల్ ఐటీలో ప్రవేశాల జాబితా విడుదల

**50,541 దరఖాస్తుదారుల్లో సీట్లు దక్కే 4,400 మంది ఎవరో?**




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాజీవ్‌ంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల ప్రాంగణాలకు 2025-26 విద్యా సంవత్సరం సంబంధించి ఆరేళ్ల సమీకృత ఇంజినీరింగ్ కోర్సు ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థుల జాబితా సోమవారం విడుదల కానుంది. ఈ మేరకు సాయంత్రం 5 గంటలకు గౌఎఎ రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ గారు లేదా ఆయన కార్యాలయ అధికారులు జాబితా విడుదల చేయనున్నారు. ఈ నాలుగు ట్రిపుల్ ఐటీ లలో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి ఒక్కొక్క దానిలో 1100.. మొత్తం నాలుగింటిలో 4,400 సీట్లు ఉన్నాయి. 10వ తరగతి మార్కుల ఆధారంగా ఇక్కడ ప్రవేశాలు కల్పించనున్నారు.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులకు సీట్ల కేటాయింపులో 4 శాతం వేయిటేజీ ఇవ్వనున్నారు. నాలుగు ట్రిపుల్ ఐటీలలో ప్రవేశాల కోసం తెలుగు రాష్ట్రాలకు చెందిన 50,541 మంది పోటీ పడుతున్నారు. వీరిలో 28,309 మంది బాలి కలు, 22,232 మంది బాలురు ఉన్నారు. ఒక్కో సీటుకు 12 మంది చొప్పున పోటీ పడు తున్నారు. వీరి భవితవ్యం సోమవారం తేలనుంది. నాలుగు ట్రిపుల్ఎటీలకు ఎంపికైన విద్యార్థుల జాబితాను వర్సిటీ అధికారిక వెబ్సైట్ www.rgukt.inలో ఉంచుతామని రిజి స్ట్రార్, ప్రవేశాల విభాగాల కన్వీనర్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ గారు తెలిపారు. ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులందరికీ ఈ నెల 30, జులై 1, 2, 3, 4, 5 తేదీల్లో ఇడుపులపాయ, నూజివీడు ట్రిపుల్ ఐటీలలో కౌన్సె లింగ్ నిర్వహిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత జులై 14న ఆయా ట్రిపు ల్ఐటీలలో తరగతులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

# కూటమి ప్రభుత్వం యువతను మోసం చేసింది

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ జిల్లా కార్యా లయం నుంచి కలెక్టరేట్ వరకు సాగింది. ఈ ర్యాలీని రవీంద్రనాథరెడ్డి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొన్న యువత పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం అన్ని విధాలా యువతను మోసం చేసిందని నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. నిరుద్యోగు లకు ఎన్నికల లో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి సంవత్సరం అవుతున్న ఇవ్వకపోవడాని నిరసిస్తూ వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరు నిర్వహించారు. యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నేతలు డిమాండ్ చేశారు. నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి వాగ్దానం చేసింది. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి, ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటన చేసారు కాని అమలు చెయ్యలేదు. ఏడాది పూర్తయినా హామీలు అమలు చేయని కూట మి ప్రభుత్వం. 2025-26 బడ్జెట్లోనూ నిరుద్యోగ భృతికి పైసా కేటాయిం చని సర్కార్. 2014 ఎన్నికల్లోనూ యువతను ఇదే రీతిలో వంచించిన చంద్రబాబు. నమ్మించి నట్టేట ముంచిన సీఎం చంద్రబాబుపై యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కాగా అంతకు ముందు వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లా డుతూ. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు.. ఉద్యోగాలు వచ్చే వరకూ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3 వేల చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ చేయడానికి పని కల్పించకపోగా.. నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది నిరుద్యోగ భృతి చెల్లిం చలేదు. అంటే ఇప్పటికే నిరుద్యోగ భృతి రూపంలో 2 లక్షల మందికి రూ.7,200 కోట్లను ప్రభుత్వం బకాయిపడింది. 2025-26 సం వత్సరంలోనూ నిరుద్యోగ భృతికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. అం టే.. ఈ ఏడాదికి కూడా ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వరనే విషయం స్పష్ట మవుతోంది. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి.. ఉద్యోగాలను భర్తీ చేస్తా మని వాగ్దానం చేశారని కానీ ఇంత వరకు ఆదిశగా చర్యలు తీసుకోలేద న్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే బాబు నైజమని రవీంద్రనా థ్‌రెడ్డి ఆరోపించారు. ఈ ర్యాలీకి జిల్లా వ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున తరలివచ్చింది.

# వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' స్టిక్కర్‌లపై స్పెషల్ డ్రైవ్

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై 'ప్రెస్', 'పోలీస్' అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'ప్రెస్', 'పోలీస్' విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్ట వ్యతిరేకమని ఎస్పీ తెలిపారు. సంబంధిత గుర్తింపు కార్డులు లేకుండా తిరిగే వారి వాహనాలను స్పెషల్ డ్రైవ్ చేపట్టి తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, కొందరు అనధికారికంగా వాహనాలకు సైరన్లు బిగించి ధ్వని కాలుష్యానికి, తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తెలిసిందని, అలాంటి వాహనాలను తనిఖీలలో గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సేవా ఆశ్రమంలో అన్నదానం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురంలోని శ్రీ దయానంద సరస్వతి సేవా ఆశ్రమంలో సోమవారం రాత్రి పుత్తా లక్ష్మిరెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుడైన అల్లుడు టిడిపి నాయకుడు ఎల్లప్ప గారి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు, వీరి కుటుంబానికి శ్రీ దయానంద సరస్వతి స్వామీజీ వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు, అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని పిల్లలకి అందించడం మహాభాగ్యం అన్నారు..

## మాజీ ఫీల్డ్ అసిస్టెంట్స్ మృతి బాధాకరం : ఎంపీటీసీ రమేష్

### జిల్లా ఉపాధి హామీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వర రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం సింగరాయపల్లె గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సునీల్ గుండెపోటుతో మరణించడం బాధాకరమని లింగారెడ్డి పల్లె ఎంపీటీసీ రమేష్ ఉపాధి హామీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మల్లేశ్వర రెడ్డి.పేర్కొన్నారు. సోమవారం ఉపాధి సిబ్బందితో కలిసి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని తెలిపారు. వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. మృతునికి నివాళి అర్పించిన వారు ఉపాధి సిబ్బంది ఏపీవో శివ శంకర్ రెడ్డి, ఈసీ పిర్ భాష, టెక్నికల్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, ఉపాధి హామీ యూనియన్ వైస్ ప్రెసి డెంట్ మల్లేశ్వర రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు బొయిల్లా రాజు, సునీత కాశయ్య ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి లీల ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నాగరాజు ఆదేశాల మేరకు బద్వేల్ డిప్యూటీ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లేష్ విచారణ అధికారి డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి సోమవారం పోరుమామిళ్లలోని సాయి లీల ఆసుపత్రిని తనిఖీ చేసి హాస్పిటల్ రిజిస్ట్రేషన్ గడువు ముగియడంతో ఆస్పత్రి సీజ్ చేసి మూసి వేయడం జరిగింది ఇందులో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవిద్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సాదు వెంకటేశ్వర్లు సూపర్వైజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## లాభాలలో 5 శాతం నిధులు సామాజిక సేవలకు ఖర్చు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** మలబార్ గ్రూప్ లాభాలలో 5 శాతం నిధులు సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నట్లు కడప కోటిరెడ్డి సర్కిల్ మలబార్ గోల్డ్ షోరూం హెడ్ హెడ్ లిసన్ సత్యన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ నోయిడాలోని సెక్టార్ 18లో 400 వ షోరూం ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ ఎండి ఆషర్, ఈడి వీరన్ కుట్టి, సీఎంఓ సతీష్ ,ఆర్‌ఓహెచ్ సిరాజ్, రీజనల్ హెడ్ జిషార్ తదితరులు పాల్గొన్నారని తెలిపారు. మలబార్ గోల్డ్ 1993వ సంవత్సరంలో స్థాపించబడి ఖాతాదారుల నమ్మకంతో ముందుకెళుతుందని తెలిపారు. ఖాతాదారుల ప్రయోజనాల పరిరక్షణకు రాజీ లేకుండా మలబార్ గోల్డ్ నిక్కచ్చిగా వ్యవహరిస్తుందని చెప్పారు. లాభాలలో ఐదు శాతం సామాజిక సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నట్లు వివరించారు. ప్రపంచవ్యాప్తంగా 15 దేశాలలో మలబార్ గోల్డ్ విస్తరించి ఉందని వేలాదిమంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రత్యక్షంగా పరోక్షంగా పొందుతున్నారన్నారు. కొత్త షోరూం ప్రారంభం ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కడప మలబార్ గోల్డ్ హెడ్ ఇషాక్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

## బాలసదన్ హాస్టల్ తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**కడప - మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సి.యామిని సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ సోమవారం కడప నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహమును, ప్రభుత్వ పరిశీలన గృహమును, అక్కాయపల్లిలో గల ప్రాంతీయ బాలసాదన్ హాస్టల్ ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. పరిసరాలను, జీవన పరిస్థితులు, భద్రత మరియు భద్రత ఆరోగ్యం, పరిశుభ్రత ఆహారం మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వేసవిలో పిల్లల విద్యా ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు, పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము, మొదలు అంశాలపై అవగాహన కలిగించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము, ప్రభుత్వ పరిశీలన గృహము సూపర్ ఇండెంట్ మరియు ప్రాంతీయ బాలసాదన్ మేనేజర్, వైద్యాధికారిణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలగలు జనుములు పంపిణీ

### ఏవో శివరామకృష్ణారెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** మండలానికి సబ్సిడీపై జీలగలు 100 జనుములు 100 క్వింటాళ్లు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్ శివరామ కృష్ణారెడ్డి తెలిపారు ఈ విత్తనాలను సోమవారం వెలవలి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ఏవో శివరామకృష్ణారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు సుధాకర్ రైతులకు పంపిణీ చేశారు ప్రధానంగా వరి పంట సాగు చేసే రైతులు ఈ జీలగలు జనములు పొలంలో చల్లుకొని అవి ఏ పుగా పెరిగాకపైరుకు పచ్చిరొట్టగా వాడుకోవచ్చునని తెలిపారు జీలగలు క్వింటాల్ ధర12,300 వేలు 50 శాతం సబ్సిడీ పోను రూ 6,150 వేలు రైతులు చెల్లించాలన్నారు జనుములు క్వింటాల్ ధర10,900 వేలు సబ్సిడీ పోను రూ 5,450 తో రైతులకు అందిస్తామన్నారు ఆయా గ్రామాల రైతులు తమ పరిధిలోని రైతు సేవ కేంద్రంలో పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డుతో ఈ సబ్సిడీ విత్తనాలను పొందవచ్చును అన్నారు ఎకరాకు 10 కేజీల చొప్పున 5ఎకరాల వరకు50 కేజీలు అందజేస్తామన్నారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

## కేర్ ఫిజియోథెరపీ ప్రారంభం

### డాక్టర్ సి.శేఖర్ పిటి



**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగరం ఉరిమి సావిత్రమ్మ హాస్పిటల్ పక్క వీధిలో మసీదు రోడ్డు ఎన్జీవో కాలనీ కడప నందు కేర్ ఫిజియోథెరపీ పీడియాట్రిక్ రీహాబిలిటేషన్ సెంటర్‌ను డాక్టర్ సి.శంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ సుబ్రమణ్యం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి శేఖర్ మాట్లాడుతూ పీడియాట్రిక్ (చిన్నపిల్లల) లో వచ్చు అంటిజం, చేరెబ్రాల్, పల్సయ్, డౌన్ సింగ్రోమ్, డిలేయడ్, మిలిస్టోన్, హైడ్రోసెఫ్లాలుస్, ఈఆర్బిస్ పల్సయ్, స్పీనా బైఫిదా, మైక్రో సెఫ్లాలుస్, మస్క్యులర్, డిసర్డర్స్ వంటి వారికి ఫిజియోథెరపీ చేయబడుతుందన్నారు. మెడ నుండి చేతి చివరి వరకు అలాగే నడుము నుండి కాలి చివర వరకు వచ్చినప్పుడు షుగర్ వలన వచ్చు తిమ్మిర్లు, అరికాళ్ళ నొప్పి మంటలకు న్యూమాటిక్ కంప్రెషన్ ద్వారా తగ్గించబడి నన్నారు. ఇదే కాకుండా అన్ని రకముల కండరాలు ఎముకలు కీళ్లు నరాలు నొప్పులకు చూడబడుతుందన్నారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ కళలను నిజం చేస్తున్న నరేంద్ర మోడీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్యాం ప్రసాద్ ముఖర్జీ కళలను ప్రధాని నరేంద్ర మోడీ నిజం చేస్తున్నారని మహిళా మోర్చా అధ్యక్షురాలు సివి జయలక్ష్మి తెలిపారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరు టౌన్ వన్ అధ్యక్షులు వంకధార నరేంద్ర ఆధ్వర్యంలో వైఎంఆర్ కాలనీలోని బిజెపి కార్యాలయం నందు ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసిన బిజెపి శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళా మోర్చా అధ్యక్షురాలు సివి జయలక్ష్మి మాట్లాడుతూ అఖండ భారత దేశం కోసం బలిదానమైన వ్యక్తి ముఖర్జీ అని అన్నారు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖర్జీ కళలను నిజం చేస్తూ నరేంద్ర మోడీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఆర్టికల్ 370 ని రద్దుచేసి కాశ్మీర్ ను భారత భూభాగంలో కలపడం జరిగిందన్నారు. సమైక్య భారతం కోసం ముఖర్జీ తన ప్రాణాలను తృజించిన సందర్భంగా ఆయన వర్ధంతిని బలిదాన్ దివస్‌గా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్నా మోహన్ శ్రీ శ్రీ మహిళా అధ్యక్షురాలు ఎన్ కుమారి కార్యదర్శి హరికృష్ణ పలువురు బిజెపి నాయకులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

### డిప్యూటీ తాహశీల్దార్‌కు వినతి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** మండలంలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సోమవారం డిప్యూటీ తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ఈవోపి ఆర్ డి షాకీర్ అలీ ఖాన్ కు వినతి పత్రం అందజేశారు అర్హత కలిగిన ప్రతి గ్రామ సర్వేయరుకు పదోన్నతి వచ్చేలా సర్వీస్ రూల్స్‌లో మార్పులు చేయాలన్నారు హేతుబద్ధీకరణలో భాగంగా రాష్ట్ర మొత్తం మిగులు సిబ్బంది 4722 సర్వేయర్ల భవిష్యత్తుపై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు సమస్యల పరిష్కారం కోసం జూలై 25 నుంచి దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# చీని రైతులను దళారులు మోసం చేయవద్దు

**గిట్టుబాటు ధర లేక కుదేలు అవుతున్నరైతులు - చీని రైతులు అప్పుల పాలవుతున్నారు మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** చిని రైతులు గిట్టుబాటు ధర లేక కుదేల్ అవుతున్నారు అని. ఉమ్మడి కడప జిల్లాలో 62,792 ఎకరాలలో చీని పంట సాగులో ఉంది అని. అందులో పులివెందుల నియోజకవర్గం లో పెద్ద ఎత్తున చీని పంట సాగులో ఉంది అని పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న చీని కాయల సవాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులు చిని రైతులను మోసం ఆయన అన్నారు.ఎకరాకు సుమారు లక్ష రూపాయలు పెట్టుబడి అవుతున్న రైతు వాటిని లెక్కచేయకుండా అప్పు చేసి సమయానికి క్రిమిసంహారక మందులు, ఎరువులు వాడి పంటను రైతులు పండిస్తున్నారు అన్నారు. అయితే పంట చేతికి వచ్చే టయానికి మార్కెట్లో గిట్టుబాటు ధర లేకుండా పోవడానికి గల కారణమేమని వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. గత ఏడాదిలో చీని కాయలు ధర టన్ను 50 వేల నుండి 60 వేల వరకు ధర పలికితే, ఈ ఏడాది టన్ను ఫస్ట్ క్వాలిటీ 20వేల నుండి 21వేల వరకు కలుపుతుందని ఇందులో ఉన్న లోపం ఏమి అని దళారులను అడిగి తెలుసుకున్నారు. దళారులు తోటల దగ్గర చీని కాయలు కొంటె పది టన్నులకు రెండున్నర టన్ను సూటు అడుగుతున్నారని ఆ విధంగా వారికి ఇచ్చినా కూడా 8000 రూపాయలు ఇంకా రైతులకు లాభం వస్తుందన్నారు. పైన మార్కెట్ 30000 రూపాయలు పైన ఉంటే ఇక్కడ ఎందుకు ఇంత తక్కువ పాట పాడుతున్నారని ఆయన వారిని ప్రశ్నించారు. జీని రైతులు పులివెందులకు మార్కెట్కు తీసుకువస్తే కాయలు సరిగా లేవని వారికి ఇష్టమొచ్చిన రేటు పాట పెట్టి ఛీ నీ కాయల రేటు పెట్టడం మంచి పద్ధతి కాదన్నారు. మార్కెట్కు తీసుకొస్తే షూట్ లేకోకుండా తీసుకుంటున్నారే కానీ దళారులు రేటు ఎక్కువ పెట్టడం లేదన్నారు. కనీసం టన్ను 50 వేలు పోతినే అంతో ఇ %శీ%తో రైతుకు మిగులుతుందే తప్ప 15, 20 వేలు పోతే రైతులకు అప్పులు తప్ప మిగిలేది ఏమీ లేదని ఆయన అన్నారు. రైతులు పండించిన చీనా పంటను గ్రేడింగ్ చేసి మార్కెట్ కి తీసుకొస్తే మనం కూడా వ్యాపారస్తులను నిలదీసే హక్కు ఉంటుందన్నారు. చిన్న పెద్ద కాయలు కలపటం గా తెస్తే దళారులు ఇష్టం వచ్చిన రేటుకు రైతులు కూడా ఇది ఒక్కసారి ఆలోచించాలని



ఆయన అన్నారు. దళారులుఈ విధంగా రేటు పెడితే పెట్టిన పెట్టుబడులు రాకపోవడం దేవుడెరుగు కానీ ఇంకా అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. వచ్చే ఆదివారం టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, తో దళారులకు ,రైతులకు సమావేశం నిర్వహించి రేట్లపై చర్చ జరుపుదామన్నారు. అలాగే ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేసే విధంగా చూస్తామన్నారు.

**దళారులు మమ్మల్ని మోసం చేస్తున్నారు..**

దళారులు ఢిల్లీ నుండి వచ్చిన వ్యాపారస్తులను మార్కెట్లోకి రానీకుండా సొంతంగా పాట పాడి సాయంత్రానికి ఢిల్లీ లారీలకు లోడ్ ఎత్తిస్తున్నారన్నారు అని రైతు సారెడ్డి గంగాధర్ రెడ్డి వాపోయారు.

**- రైతు సారెడ్డి గంగాధర్ రెడ్డి, లింగాల మండలం ఇప్పట్ల గ్రామం**

**మాకు న్యాయం చేయండి**

పంట బాగా పండి అప్పులు తీరుతాయని ఆనందంలో ఉన్న సమయంలో చీనీ కాయల ధర మార్కెట్లో పతనం కావడంతో చీనికిపెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని, మాకు న్యాయం చేయాలని రైతు పోచం రెడ్డి రఘునాథ్ రెడ్డి వాపోయారు.

**-రైతు పోచం రెడ్డి రఘునాథ్ రెడ్డి లింగాల మండలం ఇప్పట్ల గ్రామం**

# డీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామి రెడ్డి సోమవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిటిషన్లను సంబంధిత పోలీస్ అధికారులకు బదిలీ చేశారు.

# అలనాటి పురాణాలు చెప్పే.. శిల్పకళా దృశ్యం

**కిరాతార్జునీయ కుడ్య శిల్పం కమనీయం**

**రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** అలనాటి పురాణాల నేపథ్యంలో పుష్పగిరి పుణ్య క్షేత్రంలో కిరాతార్జునీయ కుడ్య శిల్పం చిత్రీకరణ చరిత్రకు ఆధారంగా నిలుస్తుం దని మైదుకూరుకు చెందిన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు పుష్పగిరి శిల్పకలకు పెట్టింది పేరని అలాంటి అద్భుత శిల్ప కళా సౌందర్యాన్ని వీక్షించడానికి భక్తులు విరివిగా వచ్చి సందర్శించాలని రచయిత విన్నవించారు కిరాతార్జునీయ కుడ్యశిల్పంలో పై భాగం లో బ్రహ్మ పద్మాసనంలో మూర్తి భవించిన ట్లుగా ఆనాటి శిల్పులు అద్భుతంగా చెక్కా రన్నారుమధ్య భాగంలో శ్రీ చెన్నకేశవ స్వామి నిలుచున్న విధంగా చిత్రీకరిం చారు అన్నారు క్రింది భాగంలో కిర్రావ తార్జునీయం ను వివరించే విధంగా ఆనాడు శిల్పులు శిల్పాన్ని చెక్కారన్నారు ఈ శిల్పం వృత్తాంతం పాండవులు అరణ్యవాసంచేసే సమయంలో ముకాసు రుడు అనే రాక్షసుడు అడవి పంది రూపంలో సంచరిస్తూ ఉండేవాడన్నారు అది ఒకసారిగా అర్జునుడి దాడి చేయబోవుగా శివుడు కిరా తుడు రూపంలో అక్కడికి వస్తారని తెలిపారు ఈ జంతువుపై ఇద్దరు ఒకేసారి బాణాన్ని సంధించారన్నారు ఇద్దరు ఎవరు ముందు బాణం వేశారని వాదన మొదలై యుద్ధానికి దారి తీసింది అని రచయిత వివరించారు ఆ యుద్ధంలో ఎంతసేపటికి కిరాతుడు ఓడిపోకపోవడంతో అర్జునుడు ఈ కిరాతుడు సాక్షాత్తు ఆ పరమశివుడు అని గ్రహించి శరణ వేడగా శివుడు అర్జునుని ప్రతిభకుమెచ్చి పాసు పతాస్త్రం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి అన్నారు మహాభారత యుద్ధంలో కర్ణుని సంహరించడానికి అర్జునుడు ఆ ఆయుధం వాడాడని రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి వివరించారు..

# ఘనంగా సిపిఐ 10వ మండల మహాసభ ర్యాలీ

**మండల సమగ్ర అభివృద్దే సిపిఐ లక్ష్యం**

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** నిరంతరం ప్రజా సమస్యలే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా సిపిఐ 10వ మండల మహాసభ సోమవారం పోరుమామిళ్లలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించి అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి అరుణ పతాకాన్ని ఎగరవేసి మండల సమావేశం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంపాదన సృష్టించే శ్రమజీవులను విశ్రమించిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని ప్రజారంజక పరిపాలన అందించే పాలకులకు అండగా కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని, ఈ దేశంలో సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ అని, మహాసభలు రవికుమార్ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. అనంతరం జిల్లా కార్యదర్శి గాలిచంద్ర మాట్లాడుతూ పాలకులు మారుతున్న ప్రజల తలరాతలు మారడం లేదని నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో సరైనటువంటి రోడ్లు, నీళ్లు, కరెంటు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని అందుకే మండల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం విధులు కేటాయించాలని గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై ప్రతి పార్టీ సభ్యుడు ఉద్యమించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆయన కోరారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి శాఖ నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగుతాయి ఈ మహాసభలు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని పోరాటాలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో గ్రామీణ



ప్రాంతాల్లో మూడు సెంట్లు, ఇంటి స్థలం రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని చెప్పినప్పటికీ దాని యొక్క విధి విధానాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదని తెలిపారు. ఈ నియోజకవర్గంలో అధికభాగం 100 ఎకరాల ప్రభుత్వ భూములు అధికార పార్టీ అనునాయులు అనుభవిస్తున్నారు తప్ప ఏ ఒక్క పేదవాడికి గాని వ్యవసాయ కూలి గాని దళితులకు గాని భూములు ఇచ్చిన దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్యవర్గ సభ్యులు, పివి రమణ, పివి రమణ, సఫా, చెన్నయ్య, ఫిరోజ్, నాగరాజ్, ఇమ్మానియేల్, అధిక సంఖ్యలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2వ విడత అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** స్థానిక కడప రిమ్స్ వద్ద ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ మైనారిటీస్ నందు ఎలక్ట్రిషియన్, కంప్యూటర్స్ (కోపా), డీజిల్ మెకానిక్ మరియు వెల్డర్ ట్రేడ్ నందు 2వ విడత అడ్మిషన్లకై 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. అభ్య ర్థులు వారి 10వ తరగతి మార్కుల జాబితా, టి.సి., కుల ధృవీకరణ పత్రం, ఆధార్, ఫోటో, మెయిల్ ఐ.డి., మొబైల్ నంబరుతో ఆన్‌లైన్‌లో iti.ap.gov.in నందు రిజిస్టర్ చేసుకొనవలెను. రిజిస్ట్రేషన్ కొరకు నేరుగా ఐ.టి.ఐ కార్యాల యానికి వచ్చి ఉచితంగా రిజిస్ట్రేషను చేసికొని పెరిఫికేషన్ చేసికొన వచ్చున్నారు. దరఖాస్తుచేయుటకు జులై 15, ఆఖరు రోజు, శిక్షణా కాలానికి పరిశ్రమలయం దు అవగాహన తరగతులు నిర్వహించబడతాయి.శిక్షణ తరువాత అప్రెంటిస్, ఉద్యోగ అవకాశముల తోడ్పాటు కల్పించబడునని ప్రిన్సిపల్ ఎం. జ్ఞాన కుమార్ తెలియజేస్తున్నారు. కావున అభ్యర్థులు చక్కటి సాంకేతిక విద్యను అభ్యసించి పిన్న వయస్సులోనే ఉద్యోగం నందు స్థిరపడవచ్చున్నారు. మరిన్ని వివరాలు కోసం 9642602764, 8074577318, 9642637455, 6281123935ను సంప్రదించాలని సూచించారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామికి 0.42 సెంట్లు భూమి వితరణ

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** :శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి మాత గోవిందమాంబలకు 0.42 చెట్ల పొలాన్ని దానంగా ఇచ్చినట్లు దివంగత పీఠాధిపతి పెద్ద కుమారుడు వెంకటాద్రి స్వామి,అలాగే ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి సోమవారం తెలియజేశారు.కడప జిల్లా కాజీపేట మండలం,రంగాపురం గ్రామంలో నివాసం ఉంటున్న కీర్తిశేషులు కళ చౌడయ్య కుమారుడు కళ వీరబ్రహ్మం 0.42 సెంట్లు ఒకే ప్లాట్‌గా ఉన్న భూమిని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేం ద్ర స్వాముల వారి మఠమునకు,శ్రీ గోవింద మామ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహెూత్సవమునకు ఉభయ దాతగా 0.42 సెంట్లు భూమిని శ్రీ కళా వీర బ్రహ్మం గారు పూర్వపు మఠాధిపతుల ప్రథమ కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వాములవారు మరియు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ,మేనేజర్ ఈశ్వరాచారి సమక్షంలో దానంగా ఇవ్వడం జరిగింది.



# కొలువు దీరిన రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక రోటరీ కంటి వైద్యశాల సభా భవనం నందు ఆదివారం రోటరీ క్లబ్ నూతన 2025 26 కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రోటరీ ఇంటర్నేషనల్ 3160 డిస్టిక్ గవర్నర్ డాక్టర్ సాధు గోపాలకృష్ణ అసిస్టెంట్ గవర్నర్ కే మల్లికార్జున రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ కోటా శివకుమార్ లు 2025 26 సంవత్సరానికి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి (గవెరె), సెక్రటరీ షేక్ బాబా (ఆర్టీసీ), ట్రెజరర్ దొంతు బాలాజీ (వాసవి) లు మరియు కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన సభ్యులుగా ఎర్రగుంట్ల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనపర్తి త్రివిక్రమ్ రెడ్డి, తాళ్లమాపురం మోడల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ మనోహర్ రెడ్డి లను రోటరీ పిన్ ధరింపజేసి రోటరీ కుటుంబంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ ద్వారా విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందిస్తూ సమాజసేవే లక్ష్యంగా పనిచేస్తున్న సేవా సంస్థ అందుకు ఉదాహరణ మన ప్రొద్దుటూరులోని రోటరీ ఐ హాస్పిటల్ ఈ హాస్పిటల్ నందు ప్రతినెల 300 పైగా నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడు తున్నది ఇటువంటి సేవలు 200 పైగా దేశాలలో అనేకం జరుగు చున్నవి రోటరీలో సభ్యులుగా చేరండి సమాజ సేవలో భాగస్వాములై తరించండి అని తెలియజేస్తూ నూతన కార్యవర్గానికి అభినందనల సహిత శుభాకాంక్షలు తెలిపారు 2024 25 ప్రెసిడెంట్ టీ బాల సూర్యరావు సెక్రెటరీ జి శ్రీధర శర్మలు చేసిన సేవలను కొనియాడారు సెక్రెటరీ అనేక సేవా కార్యక్రమాల ద్వారా రోటరీ క్లబ్ కు మంచి పేరు తెచ్చారని అభినందించారు సెక్రెటరీ జి శ్రీధర్ శర్మ మాట్లాడుతూ 2024 25 సంవత్సరానికి గాను వారు చేసిన సేవా కార్యక్రమాలను గురించి విపులంగా గణాంకాలతో సహా వివరించారు 2025 26 కమింగ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రెటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీలు మాట్లాడుతూ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ సభ్యులందరి రోటరీ ట్రస్ట్ కార్యవర్గం అందరి మరియు సమాజం యొక్క సహకారంతో ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ సేవలను విస్తృతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రొటేరియన్స్ డాక్టర్ లక్ష్మీనరసయ్య డాక్టర్ జి రాజా రామ్మోహన్ రెడ్డి వంకధార నరసింహారావు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి బేపారి జాకీర్ అహ్మద్ జి రామకృష్ణ ఎండి అయూబ్ ఖాన్ కొవ్వూరు రవికుమార్ రెడ్డి డాక్టర్ అన్నా సత్య ప్రవీణ్ ఏ పెంచలయ్య వెంకటేశ్వర్లు పి.ఖాదర్బాషా కే త్రివిక్రమ్ రెడ్డి ఎస్ మనోహర్ రెడ్డి జమ్మలమడుగు రోటరీ క్లబ్ సభ్యులు మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సభ్యులు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అవోపా సభ్యులు ప్రొద్దుటూరు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ అందచేసిన పల్లె గంగాధర్



**ఖాజీపేట మేజర్ న్యూస్** మండల పరిధిలోని పుల్లూరు ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర స్టూడెంట్స్ కిట్స్ ను టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, తెదేపా సీనియర్ కార్యకర్త పల్లె గంగాధర్ సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా పల్లె గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం ఆదర్శం కావాలనీ,చదువుకునే ప్రతి విద్యార్థికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జీవితం ఆదర్శంగా తీసుకొని వారి వారి ఉన్నతికి చేరుకోవాలి అని ఆకాంక్షించారు .ఒక ఉపాధ్యాయునిగా తన జీవితాన్ని ప్రారంభించిన ఆ మహా నాయకుడు మన దేశంలో ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగి దేశానికి ఎనలేని సేవలందించారన్నారు. పట్టుదల, అంకిత భావంతో పనిచేసిన ఆయన అంత ఉన్నత స్థితికి చేరుకున్నారనీ మీరు కూడా చదువుకునే వయసులోనే లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని నెరవేర్చుకోవాలనే ధృఢ సంకల్పంతో కృషి పట్టుదలతో ఉన్నతికి చేరుకునేందుకు పాఠశాలను వేదికగా చేసుకొని లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు పాఠశాలలో వచ్చే ప్రతి అవకాశాన్ని మన కూటమి ప్రభుత్వం అందించే ప్రతి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .ప్రభుత్వ పాఠశాలలో కూడా నేడు కార్పొరేషన్ స్థాయికి దీటుగా మంచి విద్యా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సేవలను సద్వినియం చేసుకొని మంచి ఉత్తీర్ణత సాధించేందుకు మీ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల ఓబుల్ రెడ్డి , పద్మావతి , స్కూల్ కమిటీ చైర్మన్ పుల్లూరు సుధాకర్, వైస్ చైర్మన్ .డి సుశీల మరియు పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు పుల్లూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్ల బిగింపు తక్షణమే ఆపండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకుమార్ డిమాండ్

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. బ్రహ్మంగారిమఠం మండలంలో ని సుందరయ్య భవనంలో స్మార్ట్ మీటర్ల స్టిక్కర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు బిగించబోమని ఇచ్చిన హామీ అమలుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని ఇచ్చిన పిలుపును మరిచిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై రెండుసార్లు విద్యుత్ ఛార్జీల భారం దాదాపు రూ.15,454 కోట్లు మోపారని, ఇది దుర్మార్గమని ఆయన అన్నారు. సెకి ఒప్పందాన్ని రద్దు చేయడానికి అవసరమైన క్లాజు ఉన్నదని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నా దాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు వెంటనే ఆపాలని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు సాలా గోవింద్, హరి, సుబ్బమ్మ, అజయ్ లు పాల్గొన్నారు.




# దూలంవారిపల్లే యస్సీ కాలనీలో పారిశుధ్యంపై నిర్లక్ష్యం తగునా?

## పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారులు





**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలోని దూలంవారి పల్లె గ్రామ దళిత వాడలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో పారిశుద్ధ్యం పడకేసిందని పడకేసిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో దళితవాడలోని వీధి రోడ్లు మురికి నీరు ప్రధాన కూడలిలలో మురికి గుంటలుగా ఏర్పడి ఉండటంతో వీధులు మురికి కాలువలు దుర్గంధ భరితమైన వాసనతో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ముక్కు మూసుకొని విధుల్లో తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతు న్నారు. రోజులు నెలలు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అనేక సార్లు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు రావడం జరిగింది. అయినప్పటికీ రోజులు, నెలలు సంవత్సరాలు అవుతున్నా పట్టించు కోవడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పై విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని యస్సీ కాలనిలో పారిశుధ్యం త్రాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ఉన్నత అధికారులు మా సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూన్నారు.వీదులన్ని మురికి కాలువలు దుర్గంధ భరితమైన వాసన వెద చల్లుతుండగా మారు మూల గ్రామాల ప్రజలు పడుతున్న అవస్థలను ఎవ్వరూ పట్టించు కోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా సెమినార్




**ఖాజీపేట మేజర్‌న్యూస్** మండల కేంద్రమైన కాజీపేటలో గల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 18వ మహాసభను సోమవారం రోజున బాలికల ఉన్నత పాఠశాలలో అఖిల భారత మహాసభ సందర్భంగా సెమినార్ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాహుల్ రవి ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ సమాజంలో మహిళలపై విద్యార్థులపై జరుగుతున్న ఆకృత్యాలు అరాచకాలు చేయడం అన్యాయమని దుర్మార్గ మన్నారు నాలుగు నెలల పాప నుంచి 60 ఏళ్ల ముసలి వాళ్ళ వరకు రక్షణ లేదని ప్రభుత్వాలు ఉన్న ప్రభుత్వ పాలకులే ఆ దుర్మార్గాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వయసుతో వాయవరసతో సంబంధం లేకుండా అత్యాచారాలకు పాల్పడుతున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా అమ్మాయిలు హారేజ్మెంట్కు గురవుతున్నారని సోషల్ మీడియాలో పెట్టే పోస్టుల విషయంలో జాగ్రత్త వహించాలని, అలాంటి సందర్భాల్లో మనలను మనం ఎలా కాపాడుకోవాలని ఎలా ఫిర్యాదు చేయాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఎలా ఎదుర్కోవాలి అనే విష యాలు క్షుణ్ణంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు ఎలాంటి సమస్య వచ్చిన ఎస్ఎఫ్ఐ మీకు అండగా ఉంటుందని విద్యార్థుల సమస్య కోసమే ఎస్ఎఫ్ఐ పుట్టిందని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి యర్రంపల్లి అజయ్ కమిటీ సభ్యులు అభినయ్ ఇంచార్జ్ భారతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలకు ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష డిసెం టర్ -2026 సంబంధించి 5వ తరగతి నందు అడ్మిషన్ కొరకు 2025-2026 సంవత్సరములో 5వ తరగతి చదువుతున విద్యార్థిని మరియు విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు కోరడమైనది. కావున ఉమ్మెడి జిల్లాలు అన్నమయ్య మరియు వై.ఎస్. ఆర్, కడప, లోని అన్ని యజమాన్యముల ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు ఈ అవకాశాన్ని ఉపయోగిందుకుని జనవార్ నవోదయ విద్యాలయాల యందు 6 వ తరగతి నం దు ప్రవేశం కొరకు ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది. దరఖాస్తు చేసుకొనుటకు జులై 27వ తేదీ తుది గడువుగా ఇచ్చారని కడప జిల్లా విద్యాశాఖాధికారి, డాక్టర్ ఎస్. షంమిద్దీన్ తెలిపారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప మరియు అన్నమయ్య జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కొరకు 25 -6 -25 తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురకలం చిన్న చౌక్ నందు బాలికల ఎంపిక ప్రవేశ పరీక్ష జరుగుతుంది ఈ పరీక్ష ప్రవేశలకు దరఖాస్తు చేసుకున్న బాలికలు హాజరుకావాలని పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత ఒక ప్రకటనలో తెలిపారు ఈ విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న ఐదవ తరగతి ప్రవేశాల కోసం పరీక్ష రాసిన వారికి ఈ నెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు మరియు అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం పరీక్ష రాసిన వారు 27వ తేదీన ఉదయం ఏడు గంటలకు కౌన్సిలింగ్ చిన్నచౌక్ గురుకుల పాఠశాల/కళాశాలలో నిర్వహిస్తారని ప్రిన్సిపల్ మాధవిలత తెలిపారు.

# ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కడప పట్టణంలోని కాగితాలపెంట, ఐటిఐ సర్కిల్ వద్ద గల డిఎల్టిసి/ఐటిఐ లో 2025 సంవత్సరానికి అడ్మిషన్ల జరుగుచున్నవి. ఇంటర్ ఫెయిల్ అయిన, లేక డ్రాప్ అయిన వారు, పదవ తరగతి పాసైన లేక ఫెయిల్ అయిన విద్యార్థులు ఎవరైనా ఐటిఐలో చేర వచ్చును. విద్యార్థులు తమకు సంబంధించిన ఎస్ ఎస్ సి మర్క్స్ లిస్ట్, కాస్ట్ సర్టిఫికేట్ తన ఆధార్ కార్డుతో పాటు తల్లిదం డ్రుల ఆధార్ కార్డులు,రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు, ఆధార్‌లింకుడు ఫోన్ నం బర్, మెయిల్ ఐ.డి తో కడప ఐటిఐ సర్కిల్ వద్ద గల డిఎల్టిసి/ఐటిఐ ఆఫీసు నందు సంప్రదించవలెను. ఫిట్టర్, టర్నర్, మిషినిష్టు, మోటార్ మెకానిక్ డీజల్ మెకా నిక్, వెల్డర్, కార్పెంటర్ కోర్సులు ఉన్నాయి, ఐటిఐలో చేర డానికి ఎలాంటి ఫీజులు, డొనేషన్లు కట్టాల్సిన అవసరం లేదు. దూరప్రాంతాల నుండి వచ్చి చేరే విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ నందు వసతి సౌకర్యము కల్పించ బడును. బస్సు పాసులు కూడా ఇప్పించ బడును. అడ్మిషన్ల కొరకు హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేసినాము. 9014788255, 8555958200 9440461717 నెంబర్లను సంప్రదించ వచ్చును. ఇతర వివరములకు ఆఫీసు పని వేళల్లో వచ్చి తెలుసుకోవచ్చును.

# జీవో నెంబర్ 1ను అమలు పరచాలి

## పిటీఎల్‌యు రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** జీవో నెంబర్ 1ను అమలు పరచాలని ప్రవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ (పిటీఎల్‌యు) రాష్ట్ర కన్వీనర్ గడ్డం రాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఈ విషయమై స్థానిక ఉప విద్యాశాఖధికారిణి కలిసి వినతి పత్రం ఇవ్వడానికే వెళ్తే అక్కడ డివైఈఓ అందుబాటులో లేరని, కనీసం వినతి పత్రం ఇవ్వడానికి కూడా కార్యాలయంలో ఒక్క క్లర్క్ కానీ, జూనియర్ అసిస్టెంట్ కానీ ఎవ్వరు లేరని, ఇది ప్రొద్దటూరులోని డివైఈఓ కార్యాలయం పరిస్థితి అని వివరించారు. 2025-26వ అకాడమిక్ విద్యా సంవత్సరం మొదలైతే ఫీజులు దోచుకుంటున్న, బుక్స్ అమ్ముకుంటున్నా, బెల్ట్, షూ, ఇతర సామాగ్రి నిబంధనలకు విరుద్ధంగా నడుచుకొంటున్న ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపనా పోలేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఫ్రైవేట్ టీచర్స్ కి ఇవ్వవసిన సరిఐనా జీతం, పీఎఫ్, గ్రేట్యూటీ, స్కూల్స్ సమయ పాలన పాటించే విధంగా చెర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దోమకాటు - ఆరోగ్యానికి చేటు




**సింహాద్రిపురం మేజర్ న్యూస్** మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా సింహాద్రిపురం మండలంలోని కోవరం గుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్. స్రవంతి అధ్యక్షత వహించగా, డాక్టర్. ప్రత్యూష ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు దోమకాటు వల్ల కలిగే వ్యాధులపై - ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులుపై అవగాహన కల్పించారు. దోమల వృద్ధిని అడ్డుకునే మార్గాలు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచే విధానాలు, నీటి నిల్వలను తొలగించడం, దోమ తెరాల వాడకంపై వివరంగా తెలియజేశారు. ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఇలాంటి వ్యాధులకు అత్యధికంగా గురికావచ్చునని, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు వివరంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్. సిద్దయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి ఖాదర్ భాషా, హెల్త్ సూపర్వైజర్ ఖలీల్ భాషా, పద్మావతమ్మ, రాధ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీ "జులుం" అరికట్టడంలో విద్యాశాఖ విఫలం

## విద్యను వ్యాపారంగా మార్చిన చైతన్య, నారాయణ



**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** అక్షరాలపై లక్షలా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు డి ఈ ఓగారికి వినతి పత్రం ఇస్తున్న దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు తదితరులు ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయిందన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (డిఎఫ్ఆర్‌సి) అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 ఒక పక్కన చెబుతూ ఉన్న ఆ నిబంధనలో విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు యాజమాన్యం 1-1-1994 జీవో నెంబర్ 1 ప్రకారం పాఠశాల యాజమాన్యం ఐదు శాతం లాభాలు మాత్రమే ఆశించి 50% ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలని జీవో చెబుతున్న జీవో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజు విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్ల పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందడం సాధ్యమా అని ప్రశ్నించారు ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో డిస్ప్లే చేయాలని డిమాండ్ చేశారు యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు జిల్లాలో నారాయణ చైతన్య విద్యాసంస్థలు ఒకచోట పర్మిషన్ తీసుకొని పదుల సంఖ్యలో బ్రాంచ్ లు పుట్టగొడుగుల వెలిసాయని తెలిపారు జిల్లాలో ఏ ఒక్క ప్రైవేటు కార్పొరేటర్ పాఠశాలలకు ఆటస్థలం లేదని, సర్టిఫికెట్ కూడా లేకుండా పాఠశాలలను నడుపుతున్నారని తెలిపారు విద్యార్థులను పాఠశాలలకు తీసుకెళుతున్న వ్యాన్లకు ఎన్ని స్కూల్ వ్యాన్లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్నారు ఇలా అనేక సమస్యలు ఉన్నాయని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుపుతున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ ఇళ్ల వద్దకే అందించాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వయోవృద్ధులకు దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిస్సా దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ కోరారు. సోమవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ని కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందించారు. అనంతరం షాకీర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు డీలర్ల ద్వారా అందించే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ధన్యవాదాలు తెలిపారు య కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని, ఆయా వార్డు మరియు గ్రామ సచివాలయాల అడ్మిన్ల పర్యవేక్షణలో వీఆర్వోల సహకారంతో నిర్లక్ష్యం వహించకుండా అర్హులైన అందరికీ న్యాయం చేయాలని స్పందించిన తహసీల్దారు అర్హులైన వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ డీలర్ల ద్వారానే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి వెళ్లి సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతు వెంకటలక్ష్మి జ్యోతి ఎద్దు సుబ్బరాయుడు కమ్మగిరి రాముడు ఆసిఫ్ రహమతుల్లా దివ్యాంగులు పాల్గొన్నారు.



## పిహెచ్‌సి నూతన వైద్యాధికారులుగా వినయ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్

**చెన్నూరు మేజర్ న్యూస్:** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులుగా డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వీరు నందిమండలం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యులుగా బాధ్యతలు నిర్వహిస్తు చెన్నూరుకు బదిలీ పై వచ్చారు. ఇప్పటివరకు చెన్నూరు పిహెచ్సి డాక్టర్‌గా సేవలందించిన డాక్టర్ చెన్నారెడ్డి నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇరువురి డాక్టర్లకు హెల్త్ సూపర్వైజర్ సుబ్బారామయ్య, పలువురు స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# యువత పోరుకు తరలివెళ్లిన యువత



**చెన్నూరు మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువత సమస్య పై వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన యువతపోరు కార్యక్రమానికి వైసీపీ యువజన విభాగం చెన్నూరు మండల అధ్య క్షుడు పి.నిత్య పూజయ్య ఆధ్వర్యంలో చెన్నూరు మండలం నుంచి భారీగా యువకులు తరలి వెళ్లారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, కమలాపురం నియోజక వర్గ ఇంచార్జి పి.నరేన్ రామాంజుల రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి తరలివెళ్లి పాల్గొనట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం ఉపాధ్యక్షుడు రామకోటి రెడ్డి, సెక్రటరీ సాయినాథ్ రెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు దేవగుడి భాస్కర్ రెడ్డి టి.ఎన్. చంద్ర రెడ్డి, జి.వెంకటకృష్ణ, సాయి పవన్ కుమార్ రెడ్డి, మండల యూత్ వింగ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బ్రహ్మయ్య, పార్థ సారథి, శివరాం, ఖాజా పీర్ పాల్గొన్నారు.

# సింగయ్య మృతి సంఘటనలో జగన్‌ను తక్షణం అరెస్ట్ చేయాలి

## టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి హరి ప్రసాద్



కడప రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలోనైనా జిల్లాలోనైనా చట్టం ముందు అందరూ సమానమే అని, మాజీ సీఎం జగన్ కారు ఢీకొనడంతో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడని ఆ మేర పోలీసులు కేసు నమోదు చేయడంతో సరిపెట్టుకోకుండా తక్షణం జగన్ ను అరెస్ట్ చేయాలి టిడిపి రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. హరి టవర్స్ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినిమా రిలీజ్ సందర్భంగా పేక్షకుల మధ్య జరిగిన తోపులాటలో ఓ మహిళ మృతి చెందడంతో హైదరాబాద్ లో పోలీసులు ఆ చిత్రం హీరో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసి జైలు కు పంపిన సంగతి పోలీసులు గుర్తు ఎరగాలని, గుర్తు చేశారు. మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈనెల 18న బలప్రదర్శన కోసం జన సమీకరణ చేసి తన కారు తో సింగయ్య అనే వ్యక్తి మృతి కి కారకులయ్యారు అన్నారు. రాష్ట్ర పోలీసులు నింపాదిగా ఐదు రోజుల తర్వాత కేసు నమోదు చేశారని,అయితే మృతి చెందిన సింగయ్య దళితులు కావడంతో ఎస్సీ, ఎస్టీ సెక్షన్లు నమోదు చేయాలని కోరారు. కేసు నమోదు తో చేతులు దులుపుపోకుండా వెంటనే జగన్ను అరెస్టు చేసి జైలు పంపాలని డిమాండ్ చేశారు.కారు కింద కుక్కో కోడో పడిన మనం తొంగి చూస్తామని అలాంటిది జగన్ తన కారు కింద ఓ వ్యక్తిపడిన వెళ్లిపోయాడు అంటే ఆయన రాక్షస వ్యక్తిత్వం బయటపడిందన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలను వైసీపీ కార్యకర్తలు రప్ఫా రప్ఫా నరుకుతామని ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తే జగన్ సమర్థించడం క్షమించడానికి నేరం అన్నారు. ఇలాంటి వ్యక్తి సమాజంలో ఉండే అర్హత లేదని, జీవితాంతం జైల్లో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై ప్రజాసంఘాలు కూడా స్పందించాలని చెప్పారు. రాష్ట్ర పోలీసులు మీనమేషాలు లెక్కించకుండా జగన్ ను వెంటనే అరెస్టు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరించి సమాజంలో ఇలాంటి వ్యక్తుల ద్వారా శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. గోపిశెట్టి నాగరాజు గంధం ప్రసాద్ వెంకట సాయి లకిడి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్టీఎఫ్ నోటు పుస్తకాల పంపిణీ



**కడపరూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని సరోజినీ నగర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కాలింగిరి గంగాధర్ సోమవారం సందర్శించి, విద్యను అభ్యసిస్తున్న ఎరుకల, యానాది, లంబాడి విద్యార్థిని, విద్యార్థులు 100 మంది కి ఉచితంగా నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ట్రైబల్స్ పిల్లలకు విద్యనభ్యసించే అందుకు కావలసినవన్నీ అందిస్తామని చెప్పారు. ప్రాథమిక విద్య పునాది లాంటిదని, విద్యార్థులు ఇక్కడ నుండే క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే, విద్యాధికులుగా ఎదుగుతారని చెప్పారు. విద్య ద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చని అభిప్రాయాన్ని వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ గౌరవ సలహాదారులు శ్రీనివాసులు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం స్వర్ణలత, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా, వంశధారలను పూర్తి చేయాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి

కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన బనకచర్ల ప్రాజె క్టుపై కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి స్పందించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ బనకచర్ల ప్రాజెక్టు కంటే ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. రెండు రాష్ట్రాలకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ప్రాజెక్టులను కట్టుకుంటే మంచిదని ఇరు రాష్ట్రాల సీఎంలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నట్లు విజయ జ్యోతి పేర్కొన్నారు. కేంద్రంతో చర్చించి సమస్యను పరిష్కరించుకుంటామని రేవంత్ రెడ్డి అన్నారని వెనుకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని విజయ జ్యోతి అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని... కానీ కొంతమంది ప్రాంతీయ ధోరణితో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు రాష్ట్రాలు రెండుగా విడిపోయినంత మాత్రాన తెలుగు వాళ్ళు తెలుగు వాళ్ళు శత్రువులు కాదన్నారు.ఎవరికి నష్టం లేని పద్ధతిలో పరిష్కారం చేసుకుంటే మంచిదని విజయ జ్యోతి రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, పులివెందుల, కమలా పురం నియోజకవర్గ కోఆర్డినేటర్లు ధ్రువ కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, కేకేసి జిల్లా ఉపాధ్యక్షులు పై రోజు హుస్సేన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నీలం, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమాల్ భాష, సిద్ధిక్ పాల్గొన్నారు.

# రైతుసేవాసెంటర్‌లో డ్రోన్ సాంకేతిక పరికరము



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలం సుంకేసుల రెతుసేవా సెంటర్ నందు డ్రోన్ సాంకేతిక పరికరము సందర్భగా మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ కుమారు యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ అరవింద్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ వంగల సుశీభూషణ్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రమణా రెడ్డి బీజేపీ సీనియర్ నాయ కులు లక్ష్మీనారాయణ రెడ్డి మండల బిజెపి అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి రైతులు రైతు సేవా సెంటర్ దీపిక డ్రోన్ పరికరం ద్వారా రైతులు పిచికారి చేసుకునే దానికి తక్కువ సమయంలో పంటలు పురుగుమందులు రోజుకు 20 ఎకరాలు ఎక్కువ పొలానికి పిజిగారి చేసుకొనుటకు వీలు అవుతుందని తెలిపారు.

# యువతకు మద్దతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసీపీ యువత పోరుబాట



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం యువతకు మద్దతుగా చలో కడప కలెక్టరేట్ కు భారీ సంఖ్యలో ప్రొద్దుటూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ యువజన విభాగం నాయకులు మరియు మద్దతుదారులు కదిలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గురునాథ్ రెడ్డి, జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు మోడెమ్ సందీప్ , యువజన విభాగం జిల్లా కార్యదర్శి పేరం సుమన్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ఎగ్జిక్యూటివ్ నెంబర్ బాలాజీ నివాస్, ప్రొద్దుటూరు మండల యువజన విభాగం అధ్యక్షులు రామాంజనేయ రెడ్డి, రాజుపాలెం మండల యువజన విభాగం అధ్యక్షులు యోగానంద రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు భాషా, ప్రొద్దుటూరు యువజన ఉపాధ్యక్షుడు సంటి, ప్రొద్దుటూరు నియోజకవర్గ స్టూడెంట్ యూనియన్ వింగ్ అధ్యక్షుడు దావూద్, వైఎస్ఆర్సిపి నాయకులు వెలవలి శేఖర్, మార్తల ఓబుల రెడ్డి, బండి సనా రెడ్డి, వైయస్ఆర్సీపీ అభిమానులు విభాగం సభ్యులు పాల్గొన్నారు.

# తిప్పలూరు వృద్ధాశ్రమంలో అన్నదానం

## ఘనంగా ఎర్రగుంట్ల వైఎస్ఆర్సిపి మండల ఇన్చార్జ్ మూలే సురేంద్రనాథ్ రెడ్డి ద్వితీయ వర్ధంతి




ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండలం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మూలే సురేంద్రనాథ్ రెడ్డి ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని ఎర్రగుంట్ల మండలం పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఉన్న శ్రీ ఎద్దుల పెద్ద శేషమ్మ అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. మండల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ సురేంద్రనాథ్ రెడ్డి హయాంలో ఎర్రగుంట్ల మండలంలో వైఎస్ఆర్సిపి అభివృద్ధి గణనీయంగా జరిగింది. కార్యకర్తలకు అండగా ఉంటూ వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి వారికి భరోసా కల్పించారు. మూలే సురేంద్రనాథ్ రెడ్డి గత ఏడాది తుది శ్వాస విడిచారు. ఆయనను స్మరించుకుంటూ ఆయన కుటుంబీకులు, మిత్రబృందం ఆయన వర్ధంతి పురస్కరించుకొని తిప్పలూరు గ్రామంలో ఉన్న శ్రీ ఎద్దుల పెద్ద శేషమ్మ గారి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సచివాలయ సిబ్బంది బదిలీ జీవోపై పునరాలోచించండి

## మున్సిపల్ కమిషనర్ కి వినతిని అందించిన వార్డు గ్రామ సచివాలయ సిబ్బంది

పులివెందుల మేజర్ న్యూస్ సచివాలయ సిబ్బంది బదిలీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 5 రద్దుచేసి వాటిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ రాముడు కి వినతిని అందించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిభంధనలలో సొంత రెవిన్యూ మండలంలో పని చేయకూడదు అనే నిబంధన ను తొలగించి అందరికీ సొంత రెవిన్యూ మండలంలో, మరియు సొంత రెవిన్యూ మండలానికి సంబందించిన మున్సిపాలిటీల్లోనే బదిలీ అవకాశం కల్పించాలని అలాగే మున్సిపాలిటీల విషయంలో మునిసిపాలిటిని యూనిట్ గా తీసుకోకుండా సచివాలయాన్ని యూనిట్ గా తీసుకొని 5 సంవత్సరాలు పదవీ కాలం పూర్తి చేసుకున్న వారికి అదే మునిసిపాలిటి పరిధిలోనే ఒక సచివలాయం నుండి మరొక సచివాలయానికి బదిలీలు చేపట్టాలని, గ్రామ వార్డు



సచివాలయం సిబ్బంది అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు మరియు గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా కడుపులు కొడుతున్నారంటూ ఉపాధి కూలీలు ఆందోళన

### ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేసి కూలీ డబ్బులు ఇవ్వాలంటూ వాగ్వాదం
### లంచం ఇవ్వనిదే కూలి వేయలేదంటూ ఉపాధి కూలీలు ఆరోపణ
### ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ చేతివాటం చూపిస్తున్నారని కూలీలు ఆగ్రహం
### ఎంపీడీవో వెంకట రమణ వద్ద వాపోయిన ఉపాధి కూలీలు
### కొలతలు తక్కువగా ఉన్నాయి అంటున్న ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్





**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎంతో శ్రమించే ఉదయాన్నే కూలి పనులకు పోయి చేసిన కూలికి సంబంధించి డబ్బులు వేయ మంటే వేయకుండా ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ మా కడుపులు కొడుతున్నారంటూ ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమ వారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎర్రగుంట్ల మండలం పరిధి లోని కదిరివారిపల్లె గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో వెంకటరమణయ్యకు తమ ఆవేదనను తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ కదిరివారి పల్లె గ్రామంలో ఉపాధి పథకం కింద సుమారు 8 గ్రూపులు పైగా కూలీ పనులు లను కూలీలు చేస్తున్నారన్నారు. అందులో మూడు గ్రూపులకు కూలి డబ్బులు వేయకుండా టెక్నికల్ అసిస్టెంట్ చేతివాటం ప్రదర్శిస్తున్నారని వాపోయారు. ఈ మూడు గ్రూపులలో ఒక్కొక్క గ్రూపు కు 20 మంది చొప్పున కూలీలు ఉన్నారన్నారు. మూడు వారాలు కూలి పనులు చేస్తే ఒక్కొక్కరికి ఒక్క కూలి మాత్రమే వేశారని వాపోయారు. ఇదేమిటి అని అడిగితే రూ.10 వేలు రూపాయలు లంచం ఇస్తే మీకు కూలి డబ్బులు వేయిస్తానని అంటున్నారను వారు ఆరోపించారు. దీంతో వాళ్లు దిక్కుతోచని పరిస్థితుల్లో ఎంపీడీవో కార్యాలయం వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేపట్టారు. మేము చేసిన పనికి మాకు ఇవ్వాల్సిన కూలి డబ్బులు కూడా ఇవ్వకుండా ఇలా ఇబ్బందులు పెడుతుంటే ఎలా అని వాళ్ళు వారు ప్రశ్నించారు. మేము చేసిన పనిని కూడా కొలతలు వేయకుండా, ఈ పనికి డబ్బు లేదంటూ టెక్నికల్ అసిస్టెంట్ చెప్తూ ఉన్నారన్నారు. డబ్బులు లేనప్పుడు మాతో ఏ విధంగా పనులు చేయించారని వారు ఎంపీడీవో దగ్గర టెక్నికల్ అసిస్టెంట్ ను నిలదీశారు. కొన్ని గ్రూపులకు అడగకుండానే కొలతలు వేసి డబ్బులు వేయిస్తున్నారని అన్నారు. మా గ్రూపులు కూలీలు చేసిన పనిని కొలతల వేయమని అడిగిన స్పందించలేదన్నారు. ఏప్రిల్ మూడో తేదీ నుంచి మాకు కూలీ డబ్బులు వేయలేదని వారు వాపో యారు. ఇదే విషయం ఉపాధి ఏపీఓకు ఫిర్యాదు చేశామని వారు ఈ విధంగా తెలియజేశారు. మాకు న్యాయం చేయాలంటూ ఎంపీడీవో వెంకటరమణ వారు కోరారు. చేసిన పనికి డబ్బులు ఇవ్వకుండా కూలీలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోమంటూ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కొందరు కూలీలు అడిగితే అధికారులు ఏమంటారు అని భయపడుతూ ఇంటి వద్దనే ఉన్నారని అక్కడికి వచ్చిన కూలీలు తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో వెంకటరమణయ్య కదిరివారిపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలతో ఉపాధి హామీ పథకం ఏపీవో గంగాభవాని టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు. కూలీలు అడుగుతున్న విషయాన్ని సమాజం చెప్పాలని ఉపాధి హామీ పథకం అధికారంలో ఎంపీడీవో ఆదేశించారు. చివరగా సమస్యను సర్దుబాటు చేసి కూలీలకు న్యాయం చేసే విధంగా ఎంపిడిఓ చర్యలు తీసుకోవడం జరిగింది.

# పురపాలక శాఖ మంత్రితో ఎమ్మెల్యే వరద భేటీ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణతో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సోమవారం భేటీ అయ్యారు. వెలగపూడి సచివాలయంలో మంత్రిని కలిసిన ఆయన ప్రొద్దుటూరు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రొద్దుటూరు లో రోడ్లు, డ్రైనేజీ, మార్కెట్ నిర్మాణాలు, నిధులపై మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. త్వరలో నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవంలో తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవ కార్యక్రమంలో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగరాజ స్వామి కర్ణాటక శాస్త్రీయ సంగీతానికి మూల స్థంభం అన్నారు. త్యాగయ్య భూలోక నారద మహర్షి అని కీర్తించారు. శ్రీరామునికీ నిజ మైన భక్తుడు, 96 కోట్ల సార్లు రామనామం జపించారన్నారు. సంగీత సాధన ద్వారా మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి, తెలుగు భాషకు వన్నె తెచ్చిన ఘనుడు త్యాగయ్య... సంగీత, సాహిత్య రసజ్ఞుల హృదయాల్లో చిరంజీవిగా ఉన్నారన్నారు. కార్యక్రమం లో రత్నమయ్య, రామకృష్ణ, రామాంజ నేయులు, రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేష్, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రాజు, మాబు తదితర త్యాగరాజ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా పై అజాగ్రత్త వహిస్తే చర్యలు

## ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మున్సిపల్ ప్రజలు నీటి సరఫరా నిర్వహణపై అజాగ్రత్తగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలియజేశారు. సోమవారం తన చాంబర్లో కొత్తగా బదిలీ పై వచ్చిన ఏఈ తో పాటు ఎమనిటీ సెక్రటరీలు, పంపు ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో ఉన్న 20 వార్డులలో ఎక్కడైనా నీటి సరఫరా విషయంలో సమస్య లేకుండా సక్రమంగా నీరు సరఫరా చేయాలన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత ఇంజనీర్ కు తెలియజేయాలన్నారు. లీకేజీలు ఎక్కడైనా ఉంటే వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రజలకు నీటి సరఫరా నిర్వహణ సమస్య రాకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పర్యటన చేస్తూ తెలుసుకోవాలన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ కూడా పంపు ఆపరేటర్లతో ప్రతిరోజు మాట్లాడుతూ మానిటరింగ్ చేయాలన్నారు. ప్రజల నుంచి నీటి సరఫరా విషయంలో సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు.

# మూల విరాట్ దర్శన భాగ్యం కల్పించాలి

### గండి దేవస్థానం చైర్మన్ కావలి క్రిష్ణతేజ
### రివ్యూ మీటింగ్ ఏర్పాటుకు కలెక్టర్ కి అర్జీ



చక్రాయపేట మేజర్ న్యూస్: గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులకు మూల విరాట్ దర్శన భాగ్యం కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని పాలక మండలి చైర్మన్ కావలి క్రిష్ణతేజ కోరారు. ఆ మేరకు సోమవారం రివ్యూ మీటింగ్ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ కి అర్జీ దరఖాస్తు చేశారు. ఆలయ పునః ప్రతిష్ట, శ్రావణ మాసం మహెూత్సవ ఏర్పాట్లకు సంబందిత రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ. 28 కోట్లు సిజీఎఫ్ గ్రాంట్ కింద నిధులు మంజూరు చేశారని, రూ. 20 కోట్లు ప్రధాన ఆలయానికి, రూ. 8 కోట్లు తూర్పు, పశ్చిమ, దక్షిణ రాజగోపురానికి, అలాగే ఫ్లోరింగ్ పను లకు కేటాయించినట్లు తెలిపారు. ప్రధాన ఆలయానికి సంబంధించి స్వామివారి గర్భాలయం, అంతరాలయం, మహామండపం, విమాన గోపుర శిఖరం నిర్మించారన్నారు. ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి ధ్వజ స్థంభ స్థాపన, ఒంటె వాహనం, బలిపీఠం ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆరునెలలుగా ఈ విష యాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అర్జీలో వ్యక్తం చేశారు. గతనెల జిల్లా కలెక్టర్ ఆలయ సందర్శనం చేశారని, పునః ప్రతిష్ట కు అవసరమైన పనులు పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. వీటికి సంబంధించి ఎటువంటి పురోగతి లేదని, వచ్చే నెలలో శ్రావణ మాసం ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. కనీసం 10 లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని, మూల విరాట్ దర్శన భాగ్యం కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని పాలక మండలి చైర్మన్ కావలి క్రిష్ణతేజ కోరారు.

# గొప్ప దేశ భక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

### బిజెపి నేత గాలి హరిప్రసాద్



**వేంపల్లె మేజర్ న్యూస్:** జన సంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశభక్తుడని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ కొని యాడారు. సోమవారం బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గాలిహరి ప్రసాద్ మాట్లాడుతూ నెహ్రూ ప్రధాని కాలంలో దేశం నుంచి కాశ్మీర్ ని విడదీస్తూ తెచ్చిన ఆర్టికల్ 370 ని రద్దు చేయాలని, అప్పటి పరిశ్రమల శాఖ మంత్రి గా ఉన్న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తన పదవికి రాజీనామా చేశారన్నారు. అలాగే ఏక్ దేశ్ మే దో నిషాన్, దోవిధాన్, దో ప్రధాన్ నహీ చలేంగే అంటూ నినాదించారని వెల్లడించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ముఖర్జీ కలలను సాకారం చేస్తూ ప్రధాని మోడీ సాహసోపేతమైన నిర్ణయంతో ఆర్టికల్ 370 ని రద్దు చేశారన్నారు. సమైక్య భారత్ కోసం తన ప్రాణాలను తృజించిన ముఖర్జీ వర్ధంతిని బలిదివాన్ దివస్‌గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, సుష్మా, ఈశ్వర్‌రెడ్డి, మల్లికార్జున రెడ్డి, చంద్ర, చరణ్, ప్రసాద్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస శివరాత్రి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయం లో సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధి కారి సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య, అర్చకులు, వేద పాఠశాల గురువు, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో మాసశివ రాత్రి మహా పర్వదినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జాము నుండే స్వామి వారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం ఆరు గంటలకు గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, రుద్ర హెూమాలు, తదనంతరం సాయంత్రం స్వామి, అమ్మవార్లకు ఆర్జిత కళ్యా ణ కార్యక్రమాలు నిర్వహించారు.

# వినోద కళ యొక్క చరిత్ర తెలిపేదే గారడీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గారడి విద్య మనకు కేవలం వినోదం మాత్రమే అనిపించినా, తెర వెనుక చాలా కృషి మరియు అంకితభావం ఉంది ఎందుకంటే ఈ కళకు ప్రత్యేక నైపుణ్యం, క్రమశిక్షణ, అంకితభావం మరియు నిపుణులు కళలో ప్రావీణ్యం సంపాదించడానికి చాలా సాధన అవసరం. ఈ వృత్తి మనకు వినోదంగా అనిపించవచ్చు, గారడి విద్యలో నైపుణ్యం సాధించడానికి నిపుణులకు క్రమశిక్షణ, అంకితభావం మరియు చాలా సాధన అవసరం. బంతులు, బౌలింగ్ పిన్‌ల నుండి సీసాలు మరియు కత్తుల వరకు అనేక వస్తువులతో ఈ వినోదాత్మక చర్య చేయవచ్చు, అవకాశాలు అంతులేనివి. ఈ నైపుణ్యానికి ఏకైక అవసరం అభిరుచి కాబట్టి ప్రజలు ఏ వయసులోనైనా గారడి విద్యలో పాల్గొనవచ్చు. ప్రపంచ గారడి విద్య దినోత్సవం సందర్భంగా, ఆధునిక గారడి విద్య పరిణామం గురించి తెలుసుకోవడానికి చరిత్ర పుటలను తిరగేద్దాం.

**శబ్దవ్యుత్పత్తి శాస్త్రం:**
"జగల్" అనే పదం వాస్తవానికి మధ్య ఆంగ్ల పదం "జోగెలెన్" నుండి వచ్చింది, దీని అర్థం ప్రదర్శన లేదా వినోదం. మరొక వైవిధ్యం ఫ్రెంచ్ పదం "జోగ్లర్", దీని అర్థం జోక్ చేయడం లేదా ఎగతాళి చేయడం.

**గారడి విద్య చరిత్ర:**
గారడి విద్యకు దాదాపు 2000 బిసి నాటి సుదీర్ఘమైన మరియు రంగుల చరిత్ర ఉంది. చాలా మంది చరిత్రకారులు గారడి విద్య ఈజిప్టులో ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. అలాగే, పసిఫిక్ దీవుల నుండి మెక్సికోలోని అజ్టెక్ సామ్రాజ్యం వరకు ఎక్కడైనా పురాతన గారడి విద్యకు సంబంధించిన ఆధారాలు కనిపిస్తాయి. అంతర్జాతీయ గారడి విద్య సంఘం (ఐజేఏ) 25 సంవత్సరాలకు పైగా ప్రపంచ గారడి విద్య దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ రోజును మొదట జాతీయ గారడి విద్య దినోత్సవం అని పిలిచేవారు, కానీ 1995లో దీనిని మార్చారు. ఐజేఏ జూన్ 17, 1947న స్థాపించబడింది.

**పురాతన గారడి విద్య:**
ప్రపంచంలో గారడి విద్యకు సంబంధించిన మొదటి సాక్ష్యం మధ్య రాజ్యం (క్రీ.పూ. 1994-1781) నాటి ఈజిప్టులోని ఒక పురాతన సమాధిలో లభించిన చిత్రాల శ్రేణి కావచ్చు, ఇవి గాలిలోకి బంతులను విసిరే వ్యక్తులను చిత్రీకరిస్తాయి, అయితే ఈ కాలానికి చాలా కాలం ముందు గారడి విద్య ఉండే అవకాశం ఉంది. గ్రీకు మరియు రోమన్ సంస్కృతులలో గారడి విద్య ఉండేదని పురావస్తు ఆధారాలు కూడా ఉన్నాయి. చైనా, ఐర్లాండ్ మరియు పురాతన రోమ్ నుండి వచ్చిన పురాతన రచనలలో కూడా గారడి విద్యకు సంబంధించిన సూచనలు కనిపిస్తాయి. గారడి విద్య చేసేవారు కొన్ని కఠినమైన సమయాలను ఎదుర్కొన్నారు - రోమన్ సామ్రాజ్యం పతనం మరియు మధ్య యుగాల ఆగమనం తర్వాత, గారడి విద్య చేసేవారిని కొన్నిసార్లు హింసించారు మరియు మురికి దుష్టులుగా చూశారు లేదా మంత్రగత్తెలుగా కూడా భావించారు.

**మోడరన్ టైమ్స్:**
1768లో, ఫిలిప్ ఆస్ట్లీ ఇంగ్లాండ్‌లో తన బృందం తో ప్రదర్శన ఇవ్వడానికి జగ్లర్లను నియమించుకు న్నప్పుడు జగ్లర్లు మొదట స ర్కస్‌లో అగ్ర నటులుగా కనిపించారు. 1793లో, జగ్లిం గ్ యునైటెడ్ స్టేట్స్‌లోని సర్కస్‌లకు వచ్చింది. తరువాత, జగ్లర్లు తరచుగా సెట్ మార్పులు మరియు విరా మాలలో థియేటర్‌లో వినోదాన్ని అందించారు. 1880ల చివరి నాటికి, జగ్లర్లు, ఇతర కళాకారులు వాడేవిల్లే అనే కొత్త వినోద శైలిలో పాల్గొన్నారు. సినిమాలు మరియు టెలివిజన్ రాకతో, ప్రజలు వాడేవిల్లే ప్రదర్శనలకు తక్కువ, తక్కువ హాజరవుతారు. అయితే, జగ్లింగ్ దాని ప్రజాదరణను నిలుపుకుంది మరియు కొత్త అభిమానులను ఆకర్షిస్తూనే ఉంది. నేడు, జగ్లింగ్‌ను నిపుణులు మాత్రమే కాకుండా, మ్యాజిక్ మరియు యో-యోస్ వంటి ఇతర కార్యకలాపాలను కూడా ఆస్వాదించే విస్తృత శ్రేణి అభిరుచి గలవారు కూడా అభ్యసిస్తున్నారు.

**సర్కస్ మేడ్ యాక్ట్ ఆఫ్ గారడి ప్రసిద్ధి:**
గారడి విద్య అనేది కొంతమంది మాత్రమే ప్రావీణ్యం పొందగల ప్రత్యేక నైపుణ్యంగా పరిగణించబడుతున్నందున సర్కస్‌లు వారి ప్రదర్శనలలో ప్రత్యేక గారడి విద్య విభాగాలను కూడా కలిగి ఉన్నాయి. అయితే, టెలివిజన్ ఇంటర్నెట్ రాకతో, ఈ కళారూపం యొక్క ప్రజాదరణ గణనీయంగా పెరిగింది.

**గారడీ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు:**
గారడీ చేయడానికి చాలా ఏకాగ్రత అవసరం కాబట్టి, ఇది మీ మనస్సును అన్ని ఇతర చింతలు మరియు ఉద్రిక్తతల నుండి దూరంగా ఉంచుతుంది. ఆ విధంగా ఇది గొప్ప ఒత్తిడిని తగ్గించేది. రెండవది, ఇది ముఖ్యంగా పిల్లలలో ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. మీరు ఏదైనా అసాధారణంగా చేసినప్పుడు, మీరు మీ కంఫర్ట్ జోన్ వెలుపల పనులు చేయగలరనే భావనను అభివృద్ధి చేస్తారు. మరియు గారడీ చేయడం ఆత్మగౌరవాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. చివరగా, గారడీ చేయడం ఒకరి మెదడును అప్రమత్తంగా ఉంచడంలో సహాయపడుతుందని న్యూరోసైన్స్ అధ్యయనాలు సూచిస్తున్నాయి.

# డీకేటి, చుక్కల భూముల, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ సాగు సహాయాన్ని అందించాలి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) వైయస్సార్ కడప జిల్లా సమితి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కలెక్టర్ కార్యాలయం దగ్గర డి కేటి, చుక్కల భూముల, కౌలు రైతులకు సాగు సహాయం అన్నదాత సుఖీభవ అందించాలని ధర్నా నిర్వహించడం జరిగింది, ధర్నా అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడుకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వి. సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ డీకేటి రైతులు దళిత, బడుగు, బలహీన, అగ్రవర్ణ పేదలకు సంబంధించిన వారని, వారిని అన్నదాత సుఖీభవ పథకం నుండి తొలగించడం అన్యాయమని, చుక్కల భూముల, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవను అందించాలని, 2014 - 2019 మధ్యకాలంలో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక లక్ష 50 వేల రూపాయలను రుణమాఫీ చేస్తామని చెప్పి 50వేల రూపాయల లోపు ఉన్న రుణాలను ఏకకాలంలో మాఫీ చేసి, 50000 పైబడి ఉన్న రుణాలకు సంబంధించి బ్యాంకులకు గ్యారెంటీ బాండ్లను అందజేసి తరువాత గ్యారెంటీ బాండ్లకు సంబంధించిన డబ్బులను బ్యాంకులకు అందజేయకపోవడం వల్ల లక్షలాది మంది రైతులు నష్టపోయి అప్పుల పాలు అయ్యారని, ఇప్పుడున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే కనుక రైతుల రుణాలను మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీ ధరతో రైతులకు అందించి రైతులకు తోడ్పాటును అందించాలని, ప్రాజెక్టుల కింద కాలువలలో పూడిక తీయించి, శుభ్రపరిచి చివరి ఆయకట్టుకు నీరు చేరే విధంగా సత్వర చర్యలు చేపట్టవలెనని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించవలెనని లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు, ఆందోళనలకు సిద్ధమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు, రైతు సంఘం జిల్లా కార్యనిర్వహత అధ్యక్షులు టి. మనోహర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్. శంకర్ రెడ్డి, టి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు ఈ. బాల చంద్రయ్య, వై.వి. సుదర్శన్ రెడ్డి, పి. చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు బి. రామాంజనేయులు రెడ్డి, గోశెట్టి రామ్మూర్తి, ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్. సుబ్బారెడ్డి, ఎస్. బాలసుబ్బయ్య, జయంత్, నాయకులు ఎస్. షావలి, బి. పీరయ్య, శేఖర్, ఎల్లయ్య, రైతులు పాల్గొనడం జరిగింది.

# ఈ పోలీసులు మా కొద్దు

## ప్రజల సమస్యలను పరిష్కరించని పోలీసులు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి, నీతి, ధర్మాలను కాపాడి, శాంతి భద్రతలు నెలకొల్పటానికి భారత రాజ్యాంగం పోలీసులను నియమిస్తే! ప్రజాల సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా డబ్బు అధికారం కలిగిన వారికి మాత్రమే పోలీసులు సేవలు చేస్తున్నారని, వారి సమస్యలు మాత్రమే పరిష్కరింపబడుతున్నయని, రాయలసీమ మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తస్లిమ్, లక్ష్మీదేవి పేర్కొన్నారు. సోమవారం ఆర్ సి పి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, టూ టౌన్ ప్రాంతంలోని శివలింగం బీడీ బజార్ నందు నివాసం ఉంటున్న గౌసియాకు చెందిన బంగారును దొంగలించి, ఆమె ఇల్లును దౌర్జన్యంగా ఆక్రమించుకొని, గౌసియాను సైతం చుట్టుపక్కలకు రానివ్వకుండా తన సొంత ఆస్తిలా అనుభవిస్తున్న వారి ఆడపడుచులు, వారి భర్త యాస్మిన్, పర్వీన్ మా భాషపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు దొంగలించిన బంగారము, దౌర్జన్యంగా నివాసం ఉంటున్న గౌసియా ఇల్లును వారికి చెల్లించాలని వారు కోరారు. ఈ విషయమై మూడు సార్లు జిల్లా ఎస్పీ వారికి తెలియజేశామని వారు టూ టౌన్ సీఐ,ఎస్ఐలకు ఆ బాధ్యతను అప్పగించారని, అయితే వారు ఎటువంటి దర్యాప్తుగాని రికవరీగాని చేయలేదని, పైపెచ్చు ఆ విషయం అడుగుతున్న మహిళ సంఘ నాయకురాళ్ల పై, మాపై దుర్భాషలాడుతూ అధికారాన్ని చలాయిస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ నందు మహిళలను అవహేళనగా చూస్తున్నారని, మా సమస్యను చెప్పుకుందాం అనుకొని గంటల తరబడి నిరీక్షించిన మా సమస్యలను వినే పరిస్థితుల్లో సీఐ, ఎస్ఐ లేరని, అధికారం డబ్బు కలిగిన వారు మాత్రమే వారితో మాట్లాడే దానికి అర్హులని, వారి సమస్యలు మాత్రమే ఆ స్టేషన్‌లో పరిష్కరించబడతాయని సామాన్యమైన వారి సమస్యలు అవి ఎన్నటికీ పరిష్కారం కావాని తెలిపారు. అందరికీ న్యాయం చేయాల్సిన టూ టౌన్ పోలీసులు కొందరికి మాత్రమే న్యాయం చేస్తూ ఏకపక్షముగా కొనసాగిస్తున్నారని, ఇలాంటి పోలీసులు మాకు అవసరం లేదని వారిని వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని, ప్రజలందరి సమస్యలను పరిష్కరించె వారిని నియమించాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రజలందరినీ సమానంగా చూస్తూ పై అధికారుల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, లేని పక్షాన బాధితులతో కలిసి పోలీస్ స్టేషన్ నందు ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో శోభారాణి, చాన్ బేగం పాల్గొన్నారు.

# తపాలా శాఖ టెలెక్స్ సేవలకు 62 ఏళ్లు...



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తపాలా శాఖ ఈ పేరు తెలియని వారెవరూ వుండరు. దాదాపు ప్రతి ఒక్కరూ ఏదో ఒక అవసరం కోసం ఈ తపాలా శాఖ సేవలను ప్రతిరోజూ వినియోగించు కుంటారు. కాగా 1963 జూన్ 24 నుండి తపాలా శాఖ టెలెక్స్ సేవలను వినియోగం లోకి తెచ్చింది. టెలెక్స్ సేవలు అనేవి ఒకప్పుడు విస్తృతంగా ఉపయోగించబడిన ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ వ్యవస్థ. టెలిప్రింటర్ల ద్వారా సందేశాలను పంపడానికి, స్వీకరించడానికి ఉపయోగించేవారు. టెలెక్స్ సేవలు 1990ల వరకు బాగా ప్రాచుర్యంలో ఉన్నాయి.

**టెలెక్స్ సేవలు అంటే ఏమిటి?**
టెలెక్స్ అనేది ఒక రకమైన కమ్యూనికేషన్ వ్యవస్థ, దీనిలో ఒక వ్యక్తి మరొక వ్యక్తికి సందేశాలను పంపడానికి టెలిప్రింటర్‌ను ఉపయోగిస్తాడు. ఇది స్విచ్డ్ ఎక్స్ఛేంజ్ ద్వారా అనుసంధానించబడిన నెట్‌వర్క్. టెలెక్స్ సేవలు ఒకప్పుడు వ్యాపారాలు, ప్రభుత్వ సంస్థలు మరియు వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్ కోసం విస్తృతంగా ఉపయోగించబడేవి.

**టెలెక్స్ సేవలు ఎలా పనిచేస్తాయి?**
టెలెక్స్ సేవలను ఉపయోగించడానికి, మీరు తప్పనిసరిగా టెలిప్రింటర్‌ను కలిగి ఉండాలి. మీరు సందేశాన్ని టైప్ చేసి, టెలిప్రింటర్ ద్వారా పంపుతారు. ఆ సందేశం టెలెక్స్ నెట్‌వర్క్ ద్వారా మరొక వ్యక్తి యొక్క టెలిప్రింటర్‌కు ప్రసారం చేయబడుతుంది.

**టెలెక్స్ సేవలు ఎందుకు ఉపయోగించబడ్డాయి?**
టెలెక్స్ సేవలు ఈ క్రింది వాటి కోసం ఉపయోగించబడ్డాయి:

**సందేశాలను పంపడం:**
టెలెక్స్ సేవలు ముఖ్యమైన సందేశాలను త్వరగా మరియు సురక్షితంగా పంపడానికి ఉపయోగించబడ్డాయి.

**సమాచారాన్ని బదిలీ చేయడం:**
టెలెక్స్ సేవలు వ్యాపారాలు మరియు ప్రభుత్వ సంస్థలకు సమాచారాన్ని బదిలీ చేయడానికి ఉపయోగించబడ్డాయి.

**అత్యవసర సేవలు:**
టెలెక్స్ సేవలు అత్యవసర పరిస్థితుల్లో సందేశాలను పంపడానికి ఉపయోగించబ డ్డాయి.

**టెలెక్స్ సేవలు ఇప్పుడు ఉపయోగించబడుతున్నాయా?**
టెలెక్స్ సేవలు ఇప్పుడు అంతగా ఉపయోగించబడటం లేదు. ఎందుకంటే, ఇంటర్నెట్, ఇమెయిల్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ మార్గాలు అందుబాటులోకి వచ్చాయి.